విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శుక్రవారం 27 - 12 - 2024



# రాయదుర్గంలో బిఎస్పి పార్టీ నూతన కమిటీని ఏర్పాటు



రాయదుర్గం, డిసెంబర్ 26 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణం ఏపీ ఎన్జీవో భవనంలో బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు, జిల్లా అధ్యక్షులు గద్దెల నాగభూషణం ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. రాయదుర్గంలో పార్టీ మరింత అభివృద్ధి చెందడం కోసం నూతన కమిటీని రెండు,మూడు రోజుల్లో ఎన్నుకోబోతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న కమిటీని పూర్తిగా రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త కమిటీ వివరాలను త్వరలోనే మీడియాకి వెల్లడిస్తామని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు మాట్లాడుతూ తాను ఎవరో స్క్రిప్ట్ రాసిస్తేనే విషయాలను మాట్లాడుతున్నట్లు సోషల్ మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు పెడుతున్న వారిపై ఓ స్థాయిలో ఫైర్ అయ్యారు. తాను ఒక డైరెక్టర్ నని నిర్మాతనని, ప్రొడ్యూసర్ కూడా అంటూ తెలిపారు. కావాల్సినవారికి కావాల్సినంత స్క్రిప్ట్ రాసిచ్చే స్థాయిలో ఉన్నానని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ఆయనకంటే ముందుగానే తాను రాజకీయాల్లో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఏ నాయకుడు వదిలిన బాణాలు తాము కాదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,కాన్ సీరాం వారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు చేయమని చెప్పిన తమ పార్టీ నాయకులు వదిలిన బాణాలమని పేర్కొన్నారు.గత వైసీపీ పాలనలో జగనన్న లేఔట్ల అక్రమాలపై కొత్త కమిటీతో మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడతామని అదే విధంగా ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రభుత్వం నాయకులు రాయదుర్గంలో విచ్చలవిడిగా ఇసుక మాఫియా, దళిత భూముల భూకబ్జా, మైనింగ్ మాఫియా దారులపై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

జిల్లా అధ్యక్షులు గద్దెల నాగభూషణం మాట్లాడుతూ ఎవరో చెబితే మాట్లాడే స్థాయి మా పార్టీది కాదని అంబేద్కర్ కల్పించిన స్ఫూర్తితోనే ప్రశ్నిస్తూ ఎవరికీ భయపడకుండా అక్రమాలపై ఉద్యమించడం బహుజన్ సమాజ్ పార్టీ లక్ష్యమన్నారు. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు తలిచే కంటే దేవుడిని తలిస్తే స్వర్గం ప్రాప్తిస్తుంది అని చెప్పిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ భిక్షతోనే అమిత్ షా,మోదీ అధికారంలో ఉన్నారన్నారు. అమిత్ షా ఆత్మ మోదీ అంటూ చాలా సమావేశాల్లో మోదీ స్వయంగా తెలిపారు అన్నారు. కాబట్టి అమిత్ షా వెనక మోదీ వెంట ఉండి మరి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను అవమానించేలా మాట్లాడాలని పేర్కొన్నారు. తక్షణమే మోడీ అమిత్షాద్వయం దేశ ప్రజలకు మరియు అంబేద్కర్ కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే అమిత్ షాను హోం శాఖ మంత్రిత్వ శాఖ నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన కొంతమంది యువకులు ఇతర పార్టీ నాయకులు బీఎస్పీ పార్టీలో చేరారు. దీంతో వారందరికీ పార్టీ కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. పార్టీ జెండాలో అంబేద్కర్ ఫోటోను పెట్టిన ఏకైక పార్టీ తమ బహుజన్ సమాజ్ పార్టీ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జిలు కాసాని నాగరాజు,లక్ష్మీ నారాయణ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కుళ్లాయప్ప, అనంతపురం జిల్లా పట్టణ అధ్యక్షులు హరి తదితర జిల్లా బిఎస్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం... జిల్లా ఎస్పీ వి రత్న



పుట్టపర్తి, డిసెంబర్ 26 (అనంతప్రభ)
జిల్లాలో బాల్యవివాహాలు నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్ .చేతన్ పిలుపునిచ్చారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ వి రత్న, డిఆర్ఓ విజయ సారధి, ఐసిడిఎస్ పిడి సుధా వరలక్ష్మి లతో కలిసి బాల్య వివాహాల నిర్మూలనపై సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో
బాల్య వివాహాల ను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ముఖ్యంగా ఆర్డీఓలు ,సిడిపివోలు, అంగన్వాడీ కార్యకర్తలు, పోలీసులు మరియు గ్రామాల్లో ఉన్న బాల్య వివాహాల నిరోధక కమిటీ సభ్యులు కీలక పాత్ర వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో గత జనవరి నుండి ఇప్పటివరకు 105 బాల్యవివాహాలు నిలుపుదల జరిగినట్లు తెలుస్తోందని అయితే గ్రామాల్లో ఉన్న పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, మహిళా పోలీసులు, వీఆర్వోలు ప్రత్యేక దృష్టిని పెట్టి జిల్లాలో పూర్తిగా బాల్యవివాహాలు లేకుండా అరికట్టుటకు కృషి చేయాల అన్నారు. ప్రతినెల డివిజన్, మండల స్థాయిలో కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని, బాల్య వివాహాలు మరియు బాలికలపై జరుగుతున్న లైంగిక నేరాలు తదితర వాటిపై సంబంధిత శాఖ అధికారులు సమీక్ష సమావేశాలు నిర్వహించి వాటిని నిర్మూలించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరు కూడా బాల్య వివాహాల నిర్మూలన సామాజిక బాధ్యతగా గుర్తించాలని కలెక్టర్ తెలిపారు.
జిల్లా ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ
బాల్య వివాహ నిరోధక చట్టంపై అవగాహన కార్యక్రమాలు విస్తృతం చేయాలన్నారు. బాలవివాహాలు చేసిన తల్లిదండ్రులతో పాటు ప్రోత్సహించే వారు కూడా శిక్షార్హులేనని తెలిపారు. చట్ట ప్రకారం 18 సంవత్సరాల వయసు నిన్ననే అమ్మాయికి 21 సంవత్సరాలు నిండని అబ్బాయిలకు వివాహాలు చేయడం బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం నేరమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.
ఈ సమావేశంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, పెనుగొండ ఆర్డిఓ ఆనంద్, కదిరి ఆర్డిఓ శర్మ, ధర్మవరం ఆర్డీవో మహేష్ డి ఆర్ డి ఎ పి డి నర్సయ్య, డిపిఓ సమత, వివిధ శాఖ అధికారులు , డిసిపిఓ మహేష్ పిఓ మురళి ,పలు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోండి, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి

- నేడు విద్యుత్ ఛార్జీల పెంపు తో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- ప్రజలు, రైతులపై విద్యుత్ భారాన్ని మోపుతున్నా కూటమి ప్రభుత్వం
- విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోండి మాజీ ఎమ్మెల్యే



కూడేరు, డిసెంబర్ 26 (అనంత ప్రభ)
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారిని చేపట్టి తొమ్మిది నెలలు అవుతుంది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనతి కాలంలోనే రాష్ట్ర రైతులపై విద్యుత్ ఛార్జీల పేరిట భారాన్ని మోపడం సరికాదని విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు సార్వత్రిక ఎన్నికల కు ముందు బహిరంగంగా ఎన్నికల ప్రచారంలో ప్రజల,రైతుల విద్యుత్ చార్జీలు పెంచను, పెంచబోను అన్న ఆయన కూటమి ప్రభుత్వం అధికారాన్ని చేపట్టిన 9 నెలలలోనే ప్రజలు,రైతుల పై విద్యుత్ రీఛార్జిల భారాన్ని మోపడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని విద్యుత్ చార్జీలు పెంచడంతో చీకటి రోజులు ఏర్పడుతున్నాయని ఇది రాష్ట్రప్రభుత్వం గమనించాలని పెంచిన విద్యార్థిలను చార్జీలను వెంటనే తగ్గించి రైతులను, ప్రజలను ఆదుకోవాలని లేనిపక్షంలో నియోజకవర్గంలో దాసలవారీగా ఉద్యమాలు చేపడతామని మాజీ ఎమ్మెల్యే వై . విశ్వేశ్వర్ రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై ప్రజలు,రైతన్నలతో కలిసి విద్యుత్ చార్జీలను పెంపును విరమించుకునేంత వరకు పెద్ద ఎత్తున విద్యుత్ చార్జర్ పై ఆందోళన చేపడుతామని అందులో భాగంగా గురువారం రోజున 27వ తేదీ విద్యుత్ చార్జీల పెంపుదలను ఉపసంహరించుకోవాలని కోరుతూ విద్యుత్ చార్జీలపై పోరుబాట కార్యక్రమాన్ని ఉరవకొండ ఉగ్రగాద్రి కళ్యాణ మండపం నుండి విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీతో మరియు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది.ఎన్నికల తర్వాత వైసీపీ ప్రభుత్వం రైతులకు మద్దతుగా విద్యుత్ చార్జీలు తగ్గించాలని విద్యుత్ పోరబాటు కార్యక్రమాన్ని చేపడుతున్నందునా మనమందరం స్వచ్ఛందంగా రైతులు వైసీపీ శ్రేణులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయడానికి ఉరవకొండకు రావాల్సిందిగా కోరుతున్నట్లు వైసీపీ మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి రైతులకు ప్రజలకు వైసీపీ శ్రేణులకు తెలియజేశారు.

## తాడిపత్రి లో భారత కమ్యూనిస్ట్ పార్టీ శతజయంతి వేడుకలు




గుంతకల్లు, డిసెంబర్ 26 (అనంత ప్రభ)
భారత కమ్యూనిస్ట్ పార్టీ శతజయంతి వేడుకలు సందర్భంగా పుట్లూరు రోడ్డు సర్కిల్ నుంచి గాంధీ కట్ట వరకు ప్రదర్శనగా పట్టణ సిపిఐ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగినది. ఈ ప్రోగ్రాం కి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజా రెడ్డి గారు పాల్గొనిమాట్లాడుతూ!
భారత కమ్యూనిస్ట్ పార్టీ.. సిపిఐ.. డిసెంబర్ 26 న 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలకు దేశవ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతున్నది. భారత కమ్యూనిస్ట్ పార్టీ 1925 డిసెంబర్ నెల 26 న కాన్పూర్ ఆవిర్భవించి దేశ స్వతంత్ర పోరాటం లో అనేక త్యాగాలు చేసింది స్వతంత్రం అనంతరం సంపూర్ణ స్వాతంత్రం కోసం వీరోచిత పోరాటం చేసింది కష్ట జీవుల హక్కుల కోసం దేశానికీ అన్నం పెట్టె రైతన్న కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం బ్యాంకుల జాతీయ కరణ కోసం మహిళా చట్టాల కోసం అవినీతి అంతం కోసం అలాగే భూస్వాముల భూములు అక్రమంగా. ఆక్రమిచ్చుకొన్న భూములను ఎన్నో పోరాటాలు చేసి బడుగుబలహీనులకు భూములు పంచిన ఘనత సిపిఐ పార్టీకి ఉన్నది.భారత కమ్యూనిస్ట్ పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలు. తాడపత్రి పుట్లూరు రోడ్డు సర్కిల్ నుంచి ప్రదర్శనగా వెళ్తూ గాంధీ కట్ట వద్ద సిపిఐ పార్టీ జెండా ఎగరవేసి మిఠాయిలు పంచుకోవడం జరిగినది.
పాల్గొన్నవారు - టౌన్ సహాయ కార్యదర్శులు,శ్రీరాములు, నాగేంద్ర, రామంజీ, సూరి, రమణ, రత్నమయ్య, అబ్రహం, నాయక్, రామకృష్ణ,సంజన్న నగేష్,ప్రసాద్,తదితరులు.

## సిపిఐ వంద రోజులు.సంవత్సరాల శత జయంతి ఉత్సవాలు



శింగనమల, డిసెంబర్ 26 (అనంత ప్రభ)
సిపిఐ వంద రోజులు.సంవత్సరాల శత జయంతి ఉత్సవాలు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సి లింగమయ్య బుక్కరాయ-సముద్రం గ్రామంలో.చాకలి ఐలమ్మ కాలనీ రాకెట్ల నారాయ-ణరెడ్డి కాలనీ బిందెల కాలనీ లో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి లింగమయ్య మాట్లాడుతూ ఎనెన్ని సమరాలు ఎన్ని స్వప్నాలలో ఎన్నెన్ని త్యాగాలు ఎన్ని బలిదానాలో ఎద కోసి ఎగబోసి ఎరుపెక్కి పోయింది. ఎగరనీ ఎగరనీ మన జెండా ఎర్ర కాంతులు చెదిరిపోకుండా విరయనీ వినువీధి మన జెండా ఎర్రమందారాల పూలదండ సిపిఐ భూ పోరాటాలు సాగునీరు తాగునీరు అందించాలని ఎలుగెత్తి సాటిందే సిపిఐ పేదలకు కార్మికులకు ఉద్యోగస్తులకు అణగారిన వర్గాలకు కష్టజీవులకు అండగా నిలబడేది సిపిఐ ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివిహరి కృష్ణ బిందెల కాలనీ సిపిఐ కార్యదర్శి బిందెల నారాయణస్వామి ఐలమ్మ కాలనీ సిపిఐ కార్యదర్శి నాగరాజు రాకెట్ల నారాయణరెడ్డి కాలనీ సహాయ ఆజీపీరా కార్యదర్శి చేతి వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు పెయింటర్ భూషణ సిపిఐ నాయకులు దాదు సహాయ కార్యదర్శి సంజీవులు నారాయణస్వామి బికేస్ మాజీ ఉప సర్పంచ్ లలిత

## సీపీఐపర్రజెండాకు వంద సంవత్సరాలు కార్మిక కర్షకులకు అండగా భారతకమ్యూనిస్టు పార్టీ సీపీఐ




శింగనమల, డిసెంబర్ 26 (అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రంలో పేద,బడుగు బలహీన, కార్మిక కర్షక వర్గాల పక్షాన మిలిటెంట్ ఉద్యమాలు చేసేది భారత కమ్యూనిస్టు సీపీఐ పార్టీనే శింగనమలలోసిపిఐ శత వార్షికోత్సవాల జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్, గురువారం మండల కేంద్రంలోని రామాలయం దగ్గర సిపిఐ జెండాను సీపీఐ సీనీ-యర్ నాయకులు కామ్రేడ్ వెంకటరెడ్డిఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడముజరిగింది.
ఈ సందర్భంగా సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,
భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ప్రారంభించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలో పుట్టి పెరిగిందన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్తంగా కష్టజీవులు, శ్రమజీవులు, అణగారిన వర్గాల తరపున నిలబడిందన్నారు. భూపోరాటంద్వారా పేదలకు భూపంపిణి చేపట్టిందన్నారు.
గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వము పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి 4 లక్షలు మేనిఫెస్టోలో పేర్కొనడం జరిగిందన్నారుఅమెత్తము గృహాలనిర్మాణానికి ఎమాత్రము చాలదు,కావున ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలుఇస్తూ,ఇనుము,ఇసుక,సిమెంట్ ,ఉచితంగా ఇవ్వాలి,కరెంటు చార్జీలు 15 వేల 484 కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేయడముచాలాదారుణము. ట్రూ అప్ చార్జీల పేరుతో 6 వేల 72 కోట్లు , సర్ చార్జీల పేరుతో 9 వేల 412 కోట్లు ప్రజలపై పన్ను భారం మోపుతున్నారు విద్యుత్ చార్జీల భారాన్నితక్షణమే ఉపసంహరించుకోవాలి,కోనేరు రంగారావు భూకమిటి సిఫారసులు వేంటనేఅమలుచేసి భూమిలేని నిరుపేదలకురెండు హెక్టార్లను పేదలకు పంచాలి,కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలుచేయాలి,భారత కమ్యూనిస్టు సీపీఐ పార్టీ అద్వర్యంలోపోరాటాలనుఉధృతం చేస్తాము. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చిప్రజలపై భారం పడకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉంది.రైతుల మద్దతు ధరల చట్టములోను,కార్మికులహక్కులనుకాలరాసికార్పోరేట్ రంగాని కిదోచిపెడుతున్న మోడీ ప్రభుత-్వముపై ఉద్యమాలను ఉధృతతము చేస్తామనిఎన్ డి ఏ.ప్రభుత్వాన్ని హెచ్చరించడమైనది. ఈ కార్యక్రమంలో సీపీఐనాయకులు మధు యాదవ్ ,చేనేత మధు ,నారప్ప ,బయన్న, ఓబుళపతి, మునుస్వామి, రామ సుబ్బారెడ్డి ,బండి వెంకటరాముడు ,చెన్నప్ప, ప్రభాకర ,నారాయణస్వామి, రామాంజనేయులు ,రుప్లా నాయక్, జయరాం నాయక్ , ఆదినారాయణ, శ్రీనివాసులు, రామంజి ,రాముడు ,విజయ్, కుల్లాయి స్వామి ,ఈశ్వరమ్మ తిరుపాలమ్మ వేంకటేశ్ ,వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం: ఇందిరమ్మ కాలనీలో పర్యటించిన మంత్రి కార్యాలయ ఇంచార్జ్



ధర్మవరం, డిసెంబర్ 26 (అనంతప్రభ)
ధర్మవరం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు బుధవారం సాయంత్రం పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో గత 14 సంవత్సరాల నుండి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ తాగునీటి సౌకర్యం సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నట్లు ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వంతో చర్చించి సాధ్యమైనంత త్వరగా మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హరీష్ బాబు ప్రజలకు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి



కూడేరు, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

కూడేరు మండలం మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళ నాయకురాలు సంగమ్మ కుమారుడు రాము కూతురు వివాహానికి తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ చౌదరి ముఖ్య అతిథులుగా వ్యవహానికి హాజరయ్యారు,

పెళ్లి కుమార్తె మనిషాను, పెండ్లి కుమారుడు ధర్మవరం సురేష్. వీరి వివాహం టీటీడీ కళ్యాణమండపం నందు జరిగినది, నూతనవదువరులు ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి, ప్రధాన కార్యదర్శి గుండా శివయ్య, పుట్టానరేష్,అరవకూరు గ్రామ టీడీపీ అధ్యక్షులుబంది శ్రీరాములు,కురుబ శ్రీనివాసులు, బందిసంగప్ప,ధర్మవరం పోతులయ్య,మసూద్ వలి,ఇప్పేరు దేవా,విరా, కమ్మూరుఎర్రిస్వామి,ఫిల్డ్ అసిస్టెంట్ వెంకటేష్. ఆయకట్టు నెంబర్ శేఖర్,సూరి,గిరి,కురుబ ఆంజనేయులు, పొడి చెరువు వికాస్,చిన్నపయ్య,వీరితో పాటు పలు గ్రామాల తెదేపా నాయకులు వివాహ మహొత్సవంలో పాల్గొన్నారు.

## టీజీ భరత్ కుమార్తె వివాహానికి హాజరైన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

హైదరాబాదులోని జి.ఎం.ఆర్. అరేన నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక శాఖ మంత్రి టీజీ భరత్ కుమార్తె వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు ఆంధ్ర రాష్ట్ర మంత్రులు,ప్రజా ప్రతినిధులతో కలిసి నూతన వధూవరులకు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ .

## తరిమెలలో ఘనంగా సిపిఐ శత జయంతి ఉత్సవాలు



శింగనమల, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా సింగనమల మండలం తరిమెల మరియు నిదన వాడ గ్రామాలలో భారత కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు సిపిఐ జిల్లా సమితి సభ్యులు తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎర్ర జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాల సందర్భంగా జెండా ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో తరిమెల గ్రామపంచాయతీ సర్పంచ్ ఓబులేసు శ్రీనివాసులు ఎం ఓబులేసు ఖాదర్ వలీ దుబ్బన్న దైవత్వము శ్రీరాములు ముని నాగరాజు భాష ఆనంద్ అనిల్ కుమార్ భాస్కర్ కుల్లాయప్ప సంజప్ప ఆదినారాయణ నల్లప్ప ఈశ్వరయ్య శ్రీనివాసులు శేషానంద రెడ్డి అప్పిరెడ్డి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వయోవృద్ధుల సమస్యలను పరిష్కరించాలి...




పుట్టపర్తి, డిసెంబర్ 26 (అనంతప్రభ)

పుట్టపర్తి డిసెంబర్ 26 సమాజంలో వివిధ కారణాలవల్ల సతమతమవుతున్న వయో వృద్ధుల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎస్పీ వి.రత్న డిఆర్ఓ విజయసారథి, విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో కలిసి తొలిసారి వయోవృద్ధుల సంక్షేమం కొరకు జిల్లా యంత్రాంగం చేపట్టవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి డివిజన్లో తప్పనిసరిగా వయోవృద్ధులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. తల్లిదండ్రుల పోషణ మరియు నిర్వహణ బాధ్యతలను పట్టించుకోని పిల్లలకు తగిన కౌన్సిలింగ్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.

## విరుపాపల్లిలో ఘనంగా శ్రీ సద్గురు నారాయణస్వామి ఆరాధన ఉత్సవం

- శ్రీ సద్గురు నారాయణస్వామి ఆలయ పీఠాధిపతి మారాచి శ్రీ సూర్యనారాయణ స్వామి
- శ్రీ సూర్యనారాయణ స్వామివారి అధ్యక్షతన కనుల పండుగ ఆరాధనోత్సవం
- భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా వెలసిన శ్రీ సద్గురు నారాయణస్వామి



బెలుగుప్ప, డిసెంబర్ 26 (అనంతప్రభ)

అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం స్థానిక మండల పరిధిలోని విరుపా పల్లి గ్రామంలో భక్తులకు కోర్కెలను తీర్చే కొంగుబంగారంగా వెలిసినటువంటి శ్రీ శ్రీ సద్గురు నారాయణస్వామి 51వ ఆరాధన మరియు రథోత్సవం మఠా అధ్యక్షులు శ్రీశ్రీ సద్గురు నారాయణస్వామి, పీఠాధిపతి శ్రీ మారాచి సూర్యనారాయణ స్వాముల వారి అధ్యక్షతన బుధవారం రోజున శ్రీ సద్గురు నారాయణస్వామి ఆశీస్సులతో శ్రీశ్రీ సద్గురు నారాయణస్వామి పూజ అనంతరం శ్రీ మారాచి నారాయణస్వామి వారి అధ్యక్షతన తాతయ్య ఆరాధన రథోత్సవాన్ని వానికి వివిధ రకాల పూజ పుష్పాలు తలంకరించి శ్రీ మారాచి సూర్యనారాయణ స్వామివారి గురుపూజ అనంతరం శ్రీ సద్గురు తాతయ్య ఆరాధన రథోత్సవాన్ని తప్పేట్లు, మంగళ, వాయిద్యాలు నడుమ భక్త జన సందోహంతో అంగరంగ వైభవంగా కనుల పండుగగా జరిగింది. ఆరాధనోత్సవంలో శ్రీ సద్గురు నారాయణస్వామి వారు ఊరేగింపు రథోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకోవడానికి ఆలయ ప్రాంగణం వద్ద జన సందోహంతో కిక్కిరిసిపోయింది. స్వామివారి రథోత్సవానికి స్థానిక మండల వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా పొరుగు రాష్ట్రాల నుండి భక్తాదుల పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదన్న స్వీకరించారు. స్వామిని వారిని దర్శన నిమిత్తం సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తాదులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక ఏర్పాట్లను విద్యుత్, త్రాగునీరు, అన్నదానం లాంటి సదుపాయాలను ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని మౌలిక ఏర్పాట్లను పూర్తి చేశారు. శ్రీ సద్గురు నారాయణస్వామి వారి ఊరేగింపు అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి సన్నిధిలో భక్తిశ్రద్ధలతో భజన పోటీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ భజన పోటీ నందు దైవ భక్తి గీతాలు సంగీత ,సాహిత్యంలో ఆలాపనలో ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానాన్ని ఆత్మకూరు మండలం తలపూరు గ్రామానికి చెందిన భజన బృందానికి మొదటి బహుమతిగా 5000 రూపాయలను శ్రీ మారాచి సూర్యనారాయణ స్వామి చేతుల మీదుగా బహుమతిని ప్రధానం చేశారు. రెండో బహుమతి బెలుగుప్ప మండలం ఆవులన్న గ్రామానికి చెందిన భజన బృందానికి 4000 రూపాయలు బహుమతిని అందజేశారు. మూడో బహుమతిగా హనకల్ గ్రామానికి చెందిన భజన బృందానికి 3000 రూపాయలను బహుమతిని అందజేశారు. నాలుగో బహుమతిని శీర్పి గ్రామానికి చెందిన భజన బృందానికి 2000 రూపాయలను బహుమతిని ఈ నాలుగు భజన బృందాలకు శ్రీ మారాచి సూర్యనారాయణ స్వాముల వారిచే ప్రోత్సాహ బహుమతులు అందించారు. పూర్వ సంప్రదాయ ప్రకారం శ్రీ సద్గురు నారాయణస్వామి సన్నిధిలో భజన పోటీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ భజన కార్యక్రమానికి రామసాగరం జెడ్పిటిసి మమత, భర్త త్రిలోక్ రెడ్డి విరాళాన్ని వితరణ చేశారు.

## పేదల పక్షాన పోరాటం చేసేది సీపీఐ... సిపిఐశతవార్షికోత్సల జెండా ఆవిష్కరణ



కూడేరు, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని సిపిఐ మండల శాఖ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు,పేదల పక్షాన నిలిసేది సీపీఐ పార్టీనే నని సిపిఐ శతవార్షికోత్సవాల జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు బి కేశవరెడ్డి అన్నారు. గురువారం రోజున ఆయన కూడేరులోని విఘ్నేశ్వరకాలనిలో సీపీఐ వంద సంవత్సరాల వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నకేశవరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్ లో ప్రారంభించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలో పుట్టి పెరిగిన పార్టీ అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపు ఇచ్చినటువంటి ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశవ్యాప్తంగా కష్టజీవులు,శ్రమజీవులు తరపున నిలబడినటువంటి పార్టీ అని తెలిపారు. కమ్యూనిష్టుజిల్లామహాసభలు. మొట్ట మొదటి సారిగా ఉరవకొండలో నిర్వ హించారన్నారు. బూ పోరాటముద్వార . పేదలకు బూపంపిణిసేపట్టడం. జరిగిందన్నారు.జనవరి 2 నుంచి 10వ తేదీ వరకు గత ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇవ్వలేకపోయారని గత ఎన్నికల్లో టిడిపి పార్టీ పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు, ఇంటి నిర్మాణానికి 4 లక్షలు మేనిఫెస్టోలో పేర్కొనడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణానికి గాను ఐదు లక్షల ఇవ్వాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. కరెంటు చార్జీలు 15 వేల 484 కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేస్తోందన్నారు. ట్రూ అప్ చార్జీల పేరుతో 6 వేల 72 కోట్లు , సర్ చార్జీల పేరుతో 9 వేల 412 కోట్లు ప్రజలపై పన్ను భారం మోపుతున్నారు అన్నారు. విద్యుత్ చార్జీల భారాన్నిఉపసంహరించుకునేంతవరకు కమ్యూనిస్టు పార్టీ జనవరి మాసంలో ఉధృతం చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రజలపై భారం పడకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యుత్చార్జీలుతగ్గించేంతవరకు నిరసన కార్యక్రమాలలో మేధావులు, కార్మిక, రైతులు, వ్యాపార వాణిజ్య వ్యాపారస్తులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు పెరుగు సంగప్ప మండలకార్యదర్శినారాయణమ్మ,సిపిఐ సీనియర్ నాయకులు రమణ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంనియోజకవర్గం అధ్యక్షులు మలరాయుడు. మండల సహాయ కార్యదర్శి మంచి నీళ్ళ ప్రసాద్.వెంకటేష్, ఖాసిం.పీరా కూడేరు. శాఖ కార్య దర్శి ధనరాజ్ . తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఏర్రజెండా కు వంద సంవత్సరాలు




ఆత్మకూరు, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా ఆత్మకూరు పేద,బడుగు బలహీన, కార్మిక కర్షక వర్గాల పక్షాన మిలిటెంట్ ఉద్యమాలు చేసేది భారత కమ్యూనిస్టు సీపీఐ పార్టీనే ఆత్మకూరులోసిపిఐ శత వార్షికోత్సవాల జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ గురువారం మండల కేంద్రంలోని మైన్ సర్కిల్ దగ్గర సిపిఐ జెండాను సీపీఐ సీనియర్ నాయకుడు కొండపల్లి ఓబులేష్ ఆవిష్కరించి సంబరాలు జరుపుకోవడముజరిగింది.

ఈ సందర్భంగా సీపీఐ ఆత్మకూరు మండల కార్యదర్శి సనప నీళ్లపాల రామకృష్ణ, సిపిఐ మండల సహాయకార్యదర్శి బండారు శివ మాట్లాడుతూ,భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో ప్రారంభించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్బంధంలో పుట్టి పెరిగిందన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్తంగా కష్టజీవులు, శ్రమజీవులు, అణగారిన వర్గాల తరపున నిలబడిందన్నారు. భూపోరాటంద్వారా పేదలకు భూపంపిణి చేపట్టిందన్నారు.

గత ఎన్నికల్లో ,ఉచితంగా ఇవ్వాలి,కరెంటు చార్జీలు 15 వేల 484 కోట్ల రూపాయలు ప్రజలపై భారం వేయడముచాలాదారుణము. ట్రూ అప్ చార్జీల పేరుతో 6 వేల 72 కోట్లు , సర్ చార్జీల పేరుతో 9 వేల 412 కోట్లు ప్రజలపై పన్ను భారం మోపుతున్నారు విద్యుత్ చార్జీల భారాన్నితక్షణమే ఉపసంహరించుకోవాలి,కోనేరు రంగారావు భూకమిటి సిఫారసులు వేంటనే అమలుచేసి భూమిలేని నిరుపేదలకురెండు హెక్టార్లను పేదలకు పంచాలి,కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలుచేయాలి,భారత కమ్యూనిస్టు సీపీఐ పార్టీ అద్వర్యంలోపోరాటాలనుఉధృతం చేస్తాము. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చిప్రజలపై భారం పడకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉంది.రైతుల మద్దతు ధరల చట్టములోను,కార్మికులహక్కులనుకాలరాసికార్పోరేట్ రంగాని కిదోచిపెడుతున్న

మోడీ ప్రభుత్వముపై ఉద్యమాలను ఉధృతతము చేస్తామని ఎన్ డి ఏ ప్రభుత్వాన్ని హెచ్చరించడమైనది.ఈ కార్యక్రమంలో సీపీఐనాయకులు రైతు సంఘం మండల కార్యదర్శి బి రామాంజనేయులు మహిళా సమైక్య మండల నాయకురాలు సరస్వతి, నల్లమ్మ, బొమ్మక్క, సిపిఐ నాయకులు ఈశ్వరయ్య, గోవిందు, హనుమన్న, తులిసే నాయక్, వెంకటేశు, కృష్ణమూర్తి, తొలిసే నాయక్ , నాగరాజు నాయక్, గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ ఛార్జీల పెంపుపై వైస్సార్సీపీ పోరుబాటు



కూడేరు, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి పిలుపుమేరకు కూడేరు మండలం నుండి వైయస్సార్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలుతో పెద్ద ఎత్తున ఉరవకొండ లో జరిగే పెంచిన విద్యుత్ చార్జీలపై ప్రజలకు మద్దతుగా ప్రజలకు నిరసన ర్యాలీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్ర రెడ్డి తెలియజేశారు.ఈ నిరసన కార్యక్రమానికి భారీగా వైయస్సార్సీపి శ్రేణులు తరలిరావాలని నాయకులు బైరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఉదయం 9:00 గంటలకు ఊరుగాద్రి కల్యాణమండపం నుండి విద్యుత్ ఆఫీస్ వరకు ర్యాలీ ఏర్పాటు చేసినట్లుతెలిపారు.

## వైసీపీ పాలనలో అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచి నిరసన కార్యక్రమం చేపట్టటం సిగ్గుచేటు



అనంతపురం, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

అనంతపురం వైసీపీ గత ఐదేళ్ల పాలనలో అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచిందే కాక,రేపు నిరసన కార్యక్రమం చేపట్టటం సిగ్గుచేటు అని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని గారు అన్నారు..

సంక్షోభాలు సృష్టించి ప్రజలను కష్టాల పాలు చేయడం, వాటిని చూసి పైశాచిక ఆనందాన్ని పొందడం జగన్ నైజం. తన ఐదేళ్ల పాలనలో ఇలాంటి ఎన్నో పైశాచిక ఆనందాలు పొందాడు జగన్. ఇలా తన వికృత చేష్టలతో విద్యుత్ రంగాన్ని కూడా సంక్షోభంలోకి నెట్టేశాడు. 13 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని వేశాడు. అవకతవకలు ,అవినీతితో విద్యుత్ రంగాన్ని కకావికలం చేశాడు. ఈ నిజాలన్నిటిని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ధర్నా చేయడానికి సిగ్గు లేకుండా సిద్ధమయ్యాడు. తుగ్లక్ లాంటి జగన్ చర్యలను తిప్పి కొట్టడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారు అని అన్నారు..

## అడవుల సంరక్షణకు కృషి చేయాలి... జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్



పుట్టపర్తి, డిసెంబర్ 26 (అనంతప్రభ)

జిల్లాలో అన్యాక్రాంతమైన అటవీ భూములను గుర్తించి తిరిగి వాటిని స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అటవీశాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అటవీ సంరక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ వి.రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా అటవీ శాఖ అధికారి చక్రపాణి, ఫారెస్ట్ రేంజర్లు సరస్వతి శ్రీనివాస్ రెడ్డి ,గుర్రప్ప వివిధ శాఖ అధికారులు పలు స్వచ్ఛంద సేవ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ పోలీస్ అటవీ తదితర శాఖలు స్వచ్ఛంద సేవా సంస్థల సమన్వయంతో అడవికి సంబంధించిన నేరాలను అరికట్టుటకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అడవి ప్రాంతంలో కొండలకు నిప్పు పెట్టకుండా గ్రామస్థాయిలో పర్యవేక్షణ చర్యలు తీసుకొని పశు ప్రాణ సంరక్షణ తో పాటు అడవులను నిప్పు పెట్టే చర్యల నుండి కాపాడాలన్నారు. దీనికై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే పాఠశాలల్లో పర్యావరణ పట్ల అవగాహన కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ ,పెనుగొండ ఆర్డిఓ, ఆనంద్, కదిరి ఆర్డిఓ శర్మ, ధర్మవరం ఆర్డీవో మహేష్ , డి ఆర్ డి ఎ పి డి నరసయ్య, డిపిఓ సమత , డివో కృష్ణయ్య, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ చార్జీల బాదుడ పై వైఎస్ఆర్సీపీ పోరుబాటు..



గుంతకల్లు, డిసెంబర్ 26 (అనంత ప్రభ)

కరెంటు చార్జీల బాదుడు పై రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి చేపడుతున్నటువంటి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు కరెంట్ ఛార్జీలు పెంచినందుకు నిరసనగా మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ గుంతకల్లు శాసనసభ్యులు వెంకటరామి రెడ్డి పిలుపు మేరకు మెత్తం నియోజక వర్గ వ్యాప్తంగా గుంతకల్ పట్టణం నందు ఏపీ ట్రాన్స్కో కార్యలయం వరకు బైక్ ర్యాలీగా బయలుదేరి వినతి పత్రం ఇచ్చే కార్యక్రమం ఉంటుంది.

కావున ఈ కార్యక్రమానికి మూడు మండలకి సంబంధించిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో పాటు నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను.గుంతకల్ నియోజక వర్గ వైఎస్ఆర్సీపీ శ్రేనలందరు కూడా శుక్రవారం నాడు ఉదయం 10 గంటలకు మిల్ ఏరియా నందు ఉన్న టీవీ స్టేషన్ సర్కిల్ దగ్గరకు చేరుకోవాలి అక్కడ నుండి బైకులో ర్యాలీగా 60 అడుగుల రోడ్డు గుండ పొట్టి శ్రీరాములు సర్కిల్,బీరప్ప స్వామీ సర్కిల్, హనుమాన్ సర్కిల్, ఆలూరు రోడ్డు నందు ఉన్న విద్యుత్ కార్యలయనికి చేరుకొని అక్కడ ఉన్న విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేశ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని తెలపడం జరిగింది..







## ఈ లడ్డూ రోజుకోకటి తిన్నారంటే మీ సమస్యలన్నీ దూరం

మహిళలు ఆలివ్ విత్తనాలు ఎందుకు తినాలి?

ఆలివ్ గింజల్లో ఫైబర్, ప్రోటీన్ పుష్కలంగా ఉంటాయి. గ్రెలిన్ అని పిలిచే ఆకలి హార్మోన్లను అణచివేసేందుకు సహాయపడతాయి. సంతృప్తిని కలిగిస్తాయి. ఈ విత్తనఆలా తీసుకోవడం వల్ల జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. జీవక్రియ, మలబద్ధకం సమస్యకి చికిత్సలో సం-యపడతాయి. ఆలివ్ విత్తనాలు తీసుకుంటే మహిళల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి.

ఆలివ్ లడ్డూలు

మహిళలు ప్రతిరోజు ఒక ఆలివ్ విత్తనాలతో చేసిన లడ్డూ తింటే మంచిది. రక్తహీనత సమస్య నుంచి బయట పడొచ్చు. ఈ లడ్డుని ఇంట్లోనే చాలా సులభంగా తయారు చేసుకోవచ్చు.

కావాల్సిన పదార్థాలు, ఆలివ్ విత్తనాలు- ఒక కప్పు
తురిమిన కొబ్బరి- అరకప్పు, యాలకుల పొడి- అర టీ స్పూన్
బెల్లం పొడి- పావు టీ స్పూన్, బాదం రేకులు- జీడిపప్పు- అర కప్పు

తయారీ విధానం

ఆలివ్ విత్తనాలు నీటిలో బాగా నానబెట్టుకోవాలి. తర్వాత ఒక పాన్ తీసుకుని అందులో నానబెట్టిన ఆలివ్ గింజలు, బెల్లం, కొబ్బరి వేసి బాగా కలపాలి. మీడియం మంట మీద వాటిని ఉడికించుకోవాలి. అందులో తరిగి పెట్టుకన్న జీడిపప్పు, బాదం వేసుకుని కలుపుకోవాలి. చల్లారిన తర్వాత లడ్డూలు మాదిరిగా చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. అంతే చాలా సింపుల్ టేస్టీ గా ఉండే ఆలివ్ విత్తనాల లడ్డూలు రెడీ అయిపోయినట్టే. వీటిని ఒక గాలి చొరబడని కంటైనర్ లో పెట్టుకుని ఫ్రిజ్ లో నిల్వ చేసుకోవచ్చు.

## క్యాబేజీ తింటే బరువు తగ్గుతారా? ఏ వేళలో తింటే మంచిది?

క్యాబేజీ అంటే చాలా మందికి నచ్చదు. కారణం దాని నుంచి వచ్చే పచ్చి వాసన. కానీ ఇది తినడం వల్ల ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, కాంపౌండ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి క్యాన్సర్ కారకాలని నిరోధించి శుభ్రపరుస్తాయి. బరువు తగ్గడానికి సహాయం చేస్తుంది. జీర్ణవ్యవస్థకి సరిగా ఉండేలా చేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీరం కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది.



బరువు తగ్గడంలో క్యాబేజీ ఎలా పని చేస్తుంది?

ఇందులో ఫైబర్, వాటర్ కంటెంట్ సమృద్ధిగా ఉంటుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. పొట్ట(గట్)ను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీవక్రియని మెరుగుపరిచి టాక్సిన్స్ ని బయటకి పంపేందుకు సహకరిస్తుంది. దీన్ని పులియబెట్టి తీసుకుంటే ప్రోబయోటిక్స్ ని పెంచుతుంది. ఇది గట్ ఆరోగ్యానికి మంచిది. ఒక కప్పు క్యాబేజీ తీసుకుంటే 33 కేలరీలు అందుతాయి. కొవ్వు అసలు ఉండదు. ఫైబర్ ఎక్కువగా ఉండటం పొట్ట ఎక్కువ సేపు నిండుగా ఉన్న అనుభూతి కలిగిస్తుంది. కొవ్వును రక్తంలో శోషించకుండా బయటకి తీస్తుంది. క్యాబేజీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. క్యాన్సర్ కణాల పురోగతిని నిరోధిస్తుంది.

ఎర్ర క్యాబేజీలోని యాంటీ ఆక్సిడెంట్లు ఆంథోసైనిన్లు ఏర్పడటాన్ని నెమ్మదిస్తాయి. ఇప్పటికే శరీరంలో ఉన్న క్యాన్సర్ కణాలని కూడా చంపుతుంది. క్యాబేజీలో ఉండే గ్లుటామైన్ అనే అమైనో యాసిడ్ బలమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ ఏంజెట్ గా పనిచేస్తుంది. విటమిన్ కె ఉండటం వల్ల మెదడు ఆరోగ్యానికి మంచిది. క్యాబేజీలో దాదాపు 20 రకాల ఫ్లేవనాయిడ్లు, 15 ఫినాల్స్ ఉన్నాయని పరిశోధకులు వెల్లడించారు. ఇది కార్డియో వాస్కులర్ ప్రమాదాలని తగ్గిస్తుంది. కాల్షియం, పొటాషియం రక్తపోటుని నియంత్రించడంలో సహాయపడతాయి.

ఈ ముప్పు కూడా ఉంటుంది జాగ్రత్త

క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరుగుతుంది. సహజంగా పోషకాలని కోరుకునే మొక్క. బ్యాక్టీరియా, శిలీంధ్రాలు,ఇతర పరాన్నజీవులు ద్వారా సంక్రమణకి గురవుతుంది. అందుకే దీన్ని తీసుకునే ముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఆయుర్వేదం ప్రకారం క్యాబేజీ తీసుకోవడం వాత, పిత్త, కఫాల్లో మా-ర్పులు తీసుకొస్తుంది. క్యాబేజీ చల్లని వాతావరణంలో పెరగడం వల్ల వాతాన్ని పెంచుతుంది. వాత తీవ్రతని తగ్గించడానికి ఆకుకూరలు మెత్తగా కోసి అందులో వేసుకుని తినొచ్చు. సుగంధ ద్రవ్యాలు, నూనెతో బాగా ఉడికించుకుని తీసుకోవచ్చు. శీతాకాలం, వసంతకాలంలో ఇది పిత్త, కఫ దోషాలని పెంచుతుంది. వాత సమస్య ఉన్న వాళ్ళు దీన్ని తింటే జీర్ణం కావడం కష్టం. వెనిగర్ తో పులియబెట్టి తీసుకుంటే మంచిది. థైరాయిడ్ హార్మోన్లు పనితీరుకి అంతరాయం కలిగిస్తుంది. హైపోథైరాయిడిజం ఉన్న వారు అసలు తినకపోవడమే మంచిది.

ఆరోగ్య ప్రయోజనాలు పొందటం కోసం క్యాబేజీ తక్కువగా తీసుకోవాలి. ఆకుకూరలు తినడం వల్ల పొట్ట ఉబ్బరం, పొత్తి కడుపు అసౌకర్యంగా ఉంటుంది. మితంగా తీసుకోవడం వల్ల వాతం పెరగకుండా ఉంటుంది. పిత్త సీజన్(సెప్టెంబర్-అక్టోబర్), కఫ సీజన్(మార్చి-ఏపిల్). ఈ సమయంలో పచ్చి క్యాబేజీ తీసుకోకుండా వండిన దాన్ని మాత్రమే తినాలి.

## వేసవిలో తియ్యటి పండ్లతో టేస్టీ ఐస్ క్రీములు ఇంట్లోనే చేసేయండిలా

వెనిల్లా, చాకొలెట్, బట్టర్ స్కాచ్... ఇలా రకరకాల ఐస్ క్రీములు బయట దొరుకుతాయి కదా, ఎప్పుడూ వాటినే తింటే బోరింగ్. ఇంట్లోనే తాజా పండ్లు ఐస్ క్రీములు తయారుచేసుకోండి. ఆరోగ్యకరం కూడా. మామిడి, కివీ, పుచ్చకాయలతో మూడు రకాల ఐస్ క్రీములు తయారు చేసుకోవచ్చు.

మ్యాంగో ఐస్ క్రీమ్
కావాల్సిన పదార్థాలు
కొబ్బరిపాలు - అరలీటరు
మామిడి పండు - ఒకటి
వెనిల్లా ఎసెన్స్ - ఒక స్పూను
మాపుల్ సిరప్ - అరకప్పు

తయారీ ఇలా
మామిడి పండ్లు గుజ్జను మిక్సీలో వేసి మెత్తగా చేసుకోవాలి. దాన్ని తీసి ఒక గిన్నెలో వేయాలి. కొబ్బరిపాలు, వెనిల్లా ఎసెన్స్ వేసి బ్లెండర్లో బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మామిడి పండ్లు గుజ్జున గిన్నెలో వేసి బాగా గిలక్కొట్టాలి. మాపుల్ సిరప్‌ను కూడా మామిడి గుజ్జులో వేసి బాగా కలపాలి. ఐస్ క్రీమ్ మౌల్డ్ లో వీటిని వేయాలి. నాలుగ్గంటల పాటూ ఫ్రీజర్లో ఉంచితే మ్యాంగ్ ఐస్ క్రీమ్ రెడీ అయిపోతుంది.

..............................................

వాటర్ మెలన్ ఐస్ క్రీము
కావాల్సిన పదార్థాలు
పుచ్చకాయ - అర ముక్క
నిమ్మరసం - రెండు స్పూన్లు
చక్కెర - రుచికి సరిపడా

తయారీ ఇలా
పుచ్చకాయ గింజలను తీసి ముక్కలుగా చేసుకోవాలి. బ్లెండర్లో వేసి గుజ్జులా చేసుకోవాలి. ఆ గుజ్జును ఒక గిన్నెలో వేయాలి. ఆ గిన్నెలో చక్కెర పొడి, నిమ్మరసం కూడా వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని ఐస్ క్రీమ్ మౌల్డ్‌లో వేసి ఫ్రీజర్లో పెట్టాలి. నాలుగ్గంటల తరువాత తీసి చూస్తే ఐస్ క్రీమ్ రెడీ.

..................

కివీ ఐస్ క్రీమ్
కావాల్సిన పదార్థాలు
కివీ పండ్లు -నాలుగు
చక్కెర - పావు కప్పు
క్రీమ్ - మూడు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ - అర స్పూను

తయారీ ఇలా
కివీ పండ్ల బయటి పొరను తీసేసి చిన్న ముక్కలుగా కోసుకోవాలి. వాటిని మిక్సీలో వేసి మెత్తటి పేస్టులా చేసుకోవాలి. ఒక గిన్నెలో చక్కెర, క్రీమ్, వెనిల్లా ఎసెన్స్ వేసి బాగా కలపాలి. హ్యాండ్ బ్లెండర్ తో బాగా విస్క్ చేయాలి. ఇప్పుడు దానిలో ముందుగు చేసి పెట్టుకున్న పేస్టును కలపాలి. బాగా కలిపాక ఒక ట్రేలో వేయాలి. ఆ ట్రేను ఫ్రీజర్లో ఏడు నుంచి ఎనిమిది గంటల పాటూ ఉంచితే కివీ ఐస్ క్రీమ్ రెడీ అయినట్టే.



## పొట్ట క్లీన్ అవ్వాలా? ఇవిగో చిట్కాలు

ఇది చిన్న, పెద్ద ప్రేగులను శుభ్రపరిచే పాత టెక్నిక్. దీన్ని ఖాళీ పొట్టతో ఉదయానే చేయాలి. ఇందుకోసం పది గ్లాసుల గోరువెచ్చని నీటిలో చిటికెడు ఉప్పు కలుపుకుని తాగేయాలి. ఈ నీటిని తీసుకునేటప్పుడు లోతైన శ్వాస తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ నీరు తాగాక సింపుల్‌గా ఉండే యోగసనాలు వేయాలి. ఇలా శారీరక శ్రమ చేయడం వల్ల పేగుల్లో కదలిక ఉంటుంది. పేగుల మూలల్లో ఉన్న వ్యర్థాలు కూడా మలం ద్వారా బయటికి పోతాయి.

పీచు ఆహారం
ఆహారంలో పీచు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. మసాలాలు, నూనెలు దట్టించిన ఆహారాన్ని రోజూ తినడం వల్ల పేగుల్లో వ్యర్థాలు చేరుతాయి. పీచు నిండిన కూరగాయలను ఉడికించి తినాలి. అలాగే పండ్లను అధికంగా తీసుకోవాలి. ఇవి కొన్నిరోజుల పాటూ తీసుకోవడం వల్ల పేగులు శుభ్రపడతాయి. ఆ సమయంలో మాంసం, తీపి, కారం, మసాలాలు వేసిన పదార్థాలు తినకూడదు.

హైడ్రేషన్‌జి
వ్యాధులను నయం చేయడానికి నీరు చాలా అవసరం. కాబట్టి దానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మీరు తినడానికి 30 నిమిషాల ముందు, భోజనానికి ఒక గంట తర్వాత ఒక గ్లాసు నీరు త్రాగాలి. అలా చేయడం వల్ల పేగు సరైన పనితీరు మెరుగుపడుతుంది. పేగులను డిటాక్స్ చేయాలంటే మజ్జిగ, నిమ్మరసం తాగాలి. ఇది శరీరానికి కావల్సినంత శక్తిని అందిస్తుంది, అదే సమయంలో పెద్ద పేగులను కూడా శుభ్రపరుస్తుంది.

## రోగనిరోధక శక్తి పెంచుకోవాలంటే ఇవి తప్పనిసరిగా తీసుకోవాల్సిందే



AP 4PG 27 12 2024 friday qxp_Layout 1 26-12-2024 09:58 PM Page 4



# నవ్వాను, ఏడ్చాను.. ఎన్నో కలలు కన్నా.. చివరికి , మిస్టర్ బచ్చన్ హీరోయిన్ షాకింగ్ పోస్ట్





మరికొద్దిరోజుల్లో 2024కు ఎండ్ కార్డ్ పడనుంది. పాత క్యాలెండర్ ప్లేస్‌లో కొత్త క్యాలెండర్ రానుంది. ఈ ఏడాది ఎన్నో విజయాలు, తీపి గుర్తులు, జ్ఞాపకాలు, ఆనందాలు , పరాజయాలు ఉన్నాయి. వాటన్నింటిని తలచుకుంటూ కొత్త సంత్సరంలోకి అడుగుపెడుతోంది ప్రపంచం. సామాన్యులే కాదు ప్రముఖులకు కూడా 2024 ఎన్నో జ్ఞాపకాలను అందించింది. ఇలాంటి మెమొరీస్‌ను పంచుకున్నారు యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే.

ఈ ఏడాది తెలుగు చిత్ర పరిశ్రమలో భాగ్యశ్రీ బోర్సే అడుగుపెట్టారు. మాస్ మహారాజా రవితేజ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమాలో ఆమెకు హీరోయిన్‌గా అవకాశం దక్కింది. మంచి హైట్, వైట్ స్కిన్ టోన్ , హాట్ లుక్స్ ఉండటం భాగ్యశ్రీకి కలిసొచ్చే అంశం. మిస్టర్ బచ్చన్‌లో ఆమె అందాలను అద్భుతంగా చూపించి సినిమాకు హైప్ తీసుకొచ్చారు దర్శకుడు హరీష్ శంకర్. టీజర్, ట్రైలర్, పోస్టర్లలో భాగ్యశ్రీ నడుము, నాభి అందాలతో భాగ్యశ్రీ కుర్రాళ్లకు నిద్రలేని రాత్రులను మిగిల్చింది.

స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఆగస్ట్ 15న రిలీజైన మిస్టర్ బచ్చన్‌కు మిక్స్‌డ్ టాక్ వచ్చింది. సినిమా కంటే పాటలే అద్భుతంగా ఉన్నాయని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన-స్రర్లు, యూట్యూబర్లు దర్శకుడు హరీష్ శంకర్‌ను ట్రోల్ చేశారు. దీనికి హరీశ్ తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారనుకోండి అదే వేరే విషయం. అయితే మిస్టర్ బచ్చన్ రిలీజ్ కాకముందే భాగ్యశ్రీకి ఆఫర్లు క్యూకట్టాయి. అయితే తొలుత ఈ సినిమాకు ఆమె ఓకే చెప్పారు.

సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా ఈ ముద్దుగుమ్మ క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. వైజయంతీ మూవీస్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలు కొత్త నిర్మించనున్న సినిమాలలో భాగ్యశ్రీని హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే భాగ్యశ్రీ బోర్సే ఎప్పటికప్పుడు సినిమాలు, తన షోలు, ఫోటోలు, ఇతర వివరాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. ట్రెండీ వేర్‌లో హాట్ హాట్ ఫోటో షూట్‌లు చేసి దానికి సంబంధించిన ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేస్తుంటారు. కొద్దిరోజుల క్రితం వైట్ కలర్ టీ షర్ట్, బ్లూ జీన్స్ ధరించి నడుము అందాలను చూపిస్తూ భాగ్యశ్రీ చేసిన ఫోటో షూట్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతోంది.

తాజాగా 2024కు ఎండ్ కాడ్ పడనున్న దశలో భాగ్యశ్రీ తన ఇన్‌స్టాలో ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. 2024కి ఇంత త్వరగా ఎండ్ కార్డ్ పడుతుందంటే నమ్మలేకపోతున్నా .. కొత్త ప్రారంభంతో కొత్త ఏడాది మన ముందుకు రాబోతోందని ఆమె పేర్కొన్నారు. నేను నవ్వాను, ఏడ్చాను, ఎన్నో కలలు కన్నాను.. కష్టాలు చూశాను కానీ నేను చెప్పేది ఒక్కటే.. మీ అందరికీ నేను కృతజ్ఞురాలిని అంటూ భాగ్యశ్రీ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. కొత్త ఏడాది మీకు బాగా కలిసి రావాలని కోరుకుంటున్నామంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.




## బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్‌పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపా-రు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# రష్మిక మందన్నపై మహేష్ ఫ్యాన్స్ ఫైర్ .. అంతలా ఏం చేసిందంటే..





ఇప్పుడు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది ఖచ్చితంగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నానే అని చెప్పాలి. కాగా రష్మికా వరుస సెన్సేషనల్ హిట్స్‌తో తెలుగు మార్కెట్‌లోనే కాకుండా పాన్ ఇండియా లెవెల్లో పలు సినిమాలు చేస్తూ ఫుల్ గా బిజీగా ఉంది.

కాగా రష్మిక హీరోయిన్‌గా బాగానే సెటిల్ అయ్యినప్పటికీ మిగతా హీరోయిన్స్ నుంచి వేరు చేసేలా మంచి స్టార్డం ఉన్నప్పటికీ.. అదే ఇతర హీరోయిన్స్ నుంచి ఈమెని మరో విషయంలో కూడా సెపరేట్ చేస్తుంది. రష్మికకి సినీ పరిశ్రమలో ఎన్ని హిట్స్ తో మంచి ట్రాక్ రికార్డు ఉందో అదే విధంగా సోషల్ మీడియాలో కూడా పలు ట్రోల్స్, విమర్శలను తాను ఎప్పటి నుంచో ఎదుర్కొంటూ వస్తుంది.

తన లుక్స్ పరంగా కూడా ట్రోల్స్ పడేవి. రీసెంట్ గానే పుష్ప 2 ప్రమోషన్స్ లో తన లుక్ చూసి చాలా మంది మైఖేల్ జాక్సన్ లా ఉందంటూ కామెంట్స్ చేశారు. ఈ తర్వాత పీలింగ్స్ సాంగ్ లో తన హాట్ చూసి కూడా చాలా కామెంట్స్ వచ్చాయి. ఇలా రష్మిక విషయంలో మాత్రం ఎప్పటికపుడు ఏదొక అంశం సోషల్ మీడియాలో హైలైట్ అవుతుంది. కానీ లేటెస్ట్ గా మహేష్ అభిమానుల ఆగ్రహానికి రష్మిక గురయ్యింది.

తాను రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు మర్చిపోయింది. ఆమెకి తాను లైఫ్ లో చూసిన మొదటి సినిమా ఏది అంటే తమిళ సూపర్ హిట్ చిత్రం “ఘిల్లి” అని చెప్పుకొచ్చింది. నేను ఎప్పుడు నుంచో దళపతి విజయ్ ఫ్యాన్ అని ఆ సినిమానే మొదట చూసాను అని చెప్పింది. కానీ ఈ చిత్రం మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాకి రీమేక్ అని తర్వాత తెలిసిందని చాలా కాన్ఫిడెంట్ గా చెప్పేసింది రష్మిక.

దీనితో ఈ పాయింట్ సోషల్ మీడియాలో మహేష్ ఫ్యాన్స్ కి ఆగ్రహం తెప్పింది. మహేష్ బాబు సినిమా “ఒక్కడు” కి రీమేక్ గా “ఘిల్లి”ని విజయ్ చేశారని.. దానిని కూడా రష్మిక ఇలా మార్చేయడం బాలేదు అంటూ సూపర్‌స్టార్ అభిమానులు మండిపడుతున్నారు. మినిమమ్ ఓ తెలుగు స్టార్ సినిమాల గురించి ఐడియా లేదు అన్నట్టుగా ఏకీపారేస్తున్నారు. అలాగే ఇతర నెటిజన్స్ కూడా రష్మిక ఇలా అనేసింది ఏంటి అని కూడా నవ్వుకుంటున్నారు.

నిజానికి విజయ్ .. మహేష్ బాబు చేసిన పోకిరి సినిమాని కూడా రీమేక్ చేసి తమిళ్ లో హిట్ కొట్టాడు. మరి రష్మిక ఆ రెండు సినిమాల విషయంలో కన్ఫ్యూజ్ అయ్యిందో ఏమో కానీ ఇపుడు ఇలాంటి సమాధానం చెప్పి బుక్కయ్యిపోయింది. ఘిల్లి సినిమా నుంచి చార్ట్ బస్టర్ సాంగ్ అపిడి పోడే పోడే సాంగ్ కి చాలా సార్లు డాన్స్ చేశాను అంటూ కూడా చెప్పుకొచ్చింది. మరి మహేష్ బాబుతో కూడా సరిలేరు నీకెవ్వరు అనే సినిమా చేసింది కానీ మహేష్ బాబు ఏయే సినిమాలు చేసాడో అనేది రష్మికకు తెలియకపోవడం మాత్రం ఆశ్చర్యకరం.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రేమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.


ఉన్నత చదువులు చదువుతాడనుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్ఫ్యూజన్ రేకేత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com